క్లుప్తంగా

మూగ జీవాలకు టీకాలు వేయించాలి

- షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి



షాబాద్: టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: రైతులు మూగ జీవాలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, కక్కులూర్ గ్రామాల్లో సిబ్బందితో కలిసి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడి ఎంపిక



నియామక పత్రం అందజేస్తున్న రాంబాల్ నాయక్

కేశంపేట: లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మండల అధ్యక్షుడిగా పుట్టోనిగూడ గ్రామ పరిధిలోని కాంకిరాళ్ల తండాకు చెందిన జర్పుల రాజు నాయక్ ఎంపిక య్యారు. షాద్‌నగర్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా రాజు నాయక్‌ను ఎంపిక చేసి నియామకపత్రం అందజేశారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటుచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, జగన్ నాయక్, మోతిలాల్ నాయక్, బాబు నాయక్, రామ్‌నాయక్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే ఆన్‌లైన్



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదును కొనసాగిస్తున్నారు. త్వరలోనే వంద శాతం పూర్తవుతుందని ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 13,572 కుటుంబాలకు గాను 8,000ల కుటుంబాల సర్వే ఆన్‌లైన్ నమోదు చేశారన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ శ్రీనివాస్ గౌడ్



అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

శంకర్‌పల్లి: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించొచ్చని శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని మాసానిగూడలో సీసీ కెమెరాల అవశ్యకతను గూర్చి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలతో నేరాన్ని గుర్తించవచ్చని స్పష్టం చేశారు.అవకాశమున్న ప్రతిఒక్కరూ సీసీకె మెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మాసానిగూడలోని గ్రామపంచాయతీ కార్యాలయం, గుడి, మసీదుల వద్ద అవగాహన కల్పించారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

చేవెళ్ల: మహబుబ్‌నగర్‌లో ప్రభుత్వం నిర్వహించనున్న రైతు పండుగకు చేవెళ్ల డివిజన్ నుంచి రైతులను తీసుకెళ్తున్నట్లు ఏడీఏ సురేశ్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు పండుగ సందర్భంగా చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాల నుంచి రై తులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసినట్లు చెప్పారు.

భవనం పూర్తి చేసేదెప్పుడో?

- ఎత్మార్‌పల్లి గ్రామ పంచాయతీ పిల్లర్లు వేసి నిలిపేసిన పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు



ఎత్మార్‌పల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతీ భవనం

మొయినాబాద్ రూరల్: గత ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు పాలన భవనాలు లేవు. కొత్త జీపీలుగా ఏర్పడిన పల్లెల్లో ప్రత్యేక కార్యాలయాలు లేకపోవడంతో సిబ్బంది, ప్రజాప్రతినిధులు అవస్థలు పడుతున్నారు. ఆరు సంవత్సరాల క్రితం కొత్తగా ఏర్పడిన అనుబంధ గ్రామాలుగా ఉన్న గ్రామ పంచాయతీలకు ఆయా గ్రామాల్లోని యువజన భవనాలు, డ్వాక్రా భవనాలను పంచాయతీ పాలన కోసం ఉపయోగించుకున్నారు. అవి నేటికి కొనసాగుతున్నాయి. దీంతో భవనాల్లో గదులు చిన్నవిగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. మండల పరిధిలోని ఎత్మార్‌పల్లి గ్రామం కొత్త గ్రామ పంచాయతీగా గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. ఈ గ్రామం అప్పట్లో నక్కలపల్లి గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది. తండాలు, చిన్న చిన్న అనుబంధ గ్రామాలను కలిపి అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఎత్మార్‌పల్లి గ్రామంలో డ్వాక్రా భవనంలో గ్రామ పంచాయతీ పాలన ఐదు సంవత్సరాల పాటు కొనసాగింది. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలను మంజూరు చేసింది. ఎత్మార్‌పల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20లక్షలు మంజూరు చేశారు. ఎత్మార్‌పల్లి గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతున్న భవనాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేసి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవన నిర్మాణం కోసం పనులు చేపట్టారు. 18నెలల నుంచి నూతన గ్రామ పంచాయతీ భవన పనులు పిల్లర్ల వరకే పరిమితం చేశారు. దాదాపు ఎనిమిది లక్షల వరకు ఖర్చు చేసి పనులు మధ్యలో నిలిపేశారు. దీంతో నేటికి పనులు ప్రారంభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల కోసం కరసర్తు చేస్తుండడంతో ఎన్నికల కంటే ముందు నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

> **త్వరంలో పనులు చేపడుతాం..**
>
> మండల పరిధిలోని ఎత్మార్‌పల్లి గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టి సంవత్సరంన్నర అయింది. దీంతో ఆ పనులు బెస్‌మెంట్, పిల్లర్ల వరకు పూర్తయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చాం. పనులు సత్వరమే చేపడుతాం.
>
> – విజయ్‌కుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ డిఈ, మొయినాబాద్

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

- ఎస్‌ఎఫ్‌ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్

చేవెళ్ల: విద్యాసంస్థల్లో జరుగుతున్న వరుస సంఘటనలు బాధాకరమని, దీనికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. చేవెళ్లలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం ప్రభుత్వ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదవుతున్నా నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవటంతో విద్యావ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్, ఆత్మహత్య ఘటనలు సంభవిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నేటి బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కి పిలుపు నిచ్చింది. ఈ బంద్‌ని విజయవంతం చేయాలని చేవెళ్ల ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కన్వీనర్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

షాద్‌నగర్ రూరల్‌లో..

షాద్‌నగర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతోనే గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు మరణిస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకుండా పాలన కొనసాగుతుందని, విద్యా వ్యవస్థపై సమీక్ష ఎక్కడ నిర్వహిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. నేడు నిర్వహించే పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్ రూరల్: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన కరుణాకర్‌ను ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మార్కెట్‌కు వచ్చే అన్నదాతలకు కావాల్సిన వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రైతు పండుగ నిర్వహిస్తుందన్నారు. చందూలాల్, భార్గవ్‌కుమార్‌రెడ్డి, బాలునాయక్, దిలీప్, నర్సింలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే యాదయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి: అన్ని ప్రైవేటు పాఠశాలల్లోక్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో బుధవారం వికారాబాద్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడారు. శంకర్‌పల్లి నారాయణ పాఠశాలలో క్రీడామైదానం ఉండడం సంతోషకరమని, విద్యార్థులకు నిత్యం క్రీడా పోటీలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతారన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అక్బర్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, నారాయణ స్కూల్స్ జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం వల్ల కుమార్ పీఈటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నందిగామ: స్వాములకు అన్నం వడ్డిస్తున్న ఖాజా పాషా



షాబాద్: పడిపూజలో మాజీ సర్పంచ్ సంధ్యా మల్లికార్జున్‌గౌడ్ తదితరులు

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

షాబాద్: మండల పరిధిలోని కుర్వగూడలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా జరిగింది. శ్రీశైలం గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామానికి చెందిన విజయ్, నరేశ్, సాయిరాం, నరేశ్‌లతో పాటు కొంత మంది స్వాములు కలిసి అయ్యప్ప పడిపూజ ఏర్పాటు చేశారు. ఈ పూజకు మాజీ సర్పంచ్ సంధ్యా మల్లికార్జున్‌గౌడ్ అన్నదానం చేశారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: పతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలో యాతం జైసింహ ముదిరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ పూజను నర్కూడ ప్రాంతానికి చెందిన మహేశ్‌గురుస్వామి నిర్వహించారు. కిష్టయ్య ముదిరాజ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్‌ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ పూజల్లో భిక్షపతిగౌడ్, బాల్‌రాజ్, అంతిరెడ్డి, కావలి శ్రీనివాస్, బాలస్వామి, శివకుమార్, శ్రీకాంత్, నరేశ్, యాదిరెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్ రూరల్: బాకారంలో పడి వెలిగిస్తున్న గురుస్వాములు

నందిగామలో..

నందిగామ: నందిగామలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం మత సామరస్యం వెల్లివిరిసింది. నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఖాజా పాషా తన సొంత డబ్బులతో స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు విశాల శ్రావణ్ రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, షాద్‌నగర్ మాజీ మున్సిపల చైర్మన్ అగ్గనూరు విశ్వం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ నర్సింహా యాదవ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార స్వామి గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, నాయకులు జంగారి రవి, రాములు, చింద్రేటి కృష్ణ, శ్రీకాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రైతులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండగ సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి శుక్రవారం రైతులు పెద్ద ఎత్తున బస్సుల్లో తరలివెళ్లారు. ఈ బస్సులను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఏర్పడ్డ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏడాది పండగలో వ్యవసాయ పనిముట్లు, ఆధునిక వ్యవసాయ విధానం వంటి తదితర వాటిని ప్రదర్శించేందుకు ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, ఏడీఏ రాజారత్నం, ఏఓ నిషాంత్, కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పలుగుట్టలో ఉద్యాన విద్యార్థుల పర్యటన



మోజెర్ల విద్యార్థులు ప్రదర్శించిన విలేజ్ మ్యాప్

చేవెళ్ల: మండలంలోని పలుగుట్ట గ్రామంలో తెలంగాణ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల మోజెర్ల విద్యార్థులు క్షేత్రపర్యటనలో భాగంగా శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు పంటల సాగు, రైతుల, ప్రజల వివరాలను తెలిపే విధంగా మ్యాప్‌లను ప్రదర్శించారు. గ్రామ పంచాయతీ వద్ద ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామంలో పర్యటించి గ్రామంలో సేకరించిన వివరాలు, పంటల సాగు, తదితర విషయాలను తెలియజేసే విధంగా మ్యాప్‌లను రంగురంగులతో వేసి ప్రదర్శించారు. పంటల శాతం, ఏఏ పంటలు ఎలా ఉన్నాయి? నేల స్వభావం? అనే వివరాలను తెలిసేలా పటాలు గీసి చూపించారు. ఉద్యాన పంటల సాగుపై అవగాహన పెంచుకోవటంతోపాటు గ్రామంలోని రైతులు, గ్రామ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రైతులకు విద్యార్థులు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల విద్యార్థులు వెంకటేశ్, పవన్, శ్రీకాంత్, శివసాయి, ఎం. రాజు, శ్రీవన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ సర్పంచ్ జయశ్రీచంద్రశేఖర్



విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని మాజీ సర్పంచ్ జయశ్రీచంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జీఎంఆర్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జయశ్రీచంద్రశేఖర్ హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే విద్యను మానేయకుండా ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏదైనా సాధించాలనే కృషి పట్టుదలతో ముందుకు సాగితే విజయ తీరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ టోల్‌ప్లాజా మేనేజర్ ఇబ్రహీం, జగదీష్, ఇసాక్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు, ప్రధానోపాధ్యాయులు గోకుల్‌కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సురేందర్, శారద, శ్రీకాంత్, నాయకులు వాహబ్, లింగం(లవణ్), జనార్ధన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: జెండా ఆవిష్కరించిన బీఆర్‌ఎస్ నాయకులు



షాద్‌నగర్: జెండా ఆవిష్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, నాయకులు



శంకర్‌పల్లి: జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కేసీఆర్ పోరాటపటిమ భావితరాలకు ఆదర్శం

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శుక్రవారం దీక్షా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు పార్టీకార్యాలయాల్లో ఆయా మండలాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో కేసీఆర్ నిర్వహించిన పోరాటపటిమ భావితరాలకు ఆదర్శణీయమని పేర్కొన్నారు.



షాబాద్: బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి



నందిగామ: బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి



కేశంపేట: బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మురళీధర్‌రెడ్డి



మొయినాబాద్‌లో జెండా ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు